tnkalvi.online

No. of Printed Pages : **7**

9102

Register Number

Language – Part I – TELUGU

Time Allowed : 3.00 Hours] [Maximum Marks : 90

సూచనలు : (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి.

గమనిక : జవాబులు స్పష్టంగాను, తగిన విధంగా స్వీయ శైలిలో ఉండాలి.

భాగం - I / PART - I

ప్రశ్నలన్నింటికి సరియైన జవాబులు రాయండి. **14x1=14**

Answer **all** the questions.

1. కృష్ణద్వైపాయనుడు అనగా :

(అ) పరాశరుడు (ఆ) వ్యాసుడు (ఇ) భీష్ముడు (ఈ) వాల్మీకి

2. గురజాడ అప్పారావు జన్మించిన సంవత్సరము :

(అ) 1864 (ఆ) 1862 (ఇ) 1866 (ఈ) 1868

3. తమిళ సాహిత్యంలో ప్రసిద్ధి పొందిన గ్రంథం :

(అ) రఘువంశము (ఆ) చూడామణి (ఇ) తిరుక్కురళ్ (ఈ) బ్రహ్మ వివాహం

4. 'ఆదికవి' బిరుదాంకితుడు :

(అ) పోతన (ఆ) నన్నయ (ఇ) ఎర్రన (ఈ) బద్దెన

5. దేవతలు, రాక్షసులూ కలసి పాలసముద్రాన్ని మథింపగా లభించినది :

(అ) అమృతము (ఆ) పాలు (ఇ) రక్తము (ఈ) నీరు

[Turn over

TN Kalvi Online · tnkalvi.online/question-papers/class-11-telugu-public-march-2026 · Source: DGE TN
Share your study materials with us: tnkalvi.online/share

tnkalvi.online

6. ఆయుర్వేద పితామహుడు :

(అ) పతంజలి (ఆ) చరకుడు (ఇ) ధన్వంతరి (ఈ) సుశ్రుతుడు

7. గుర్రపుస్వారిలో ఉద్దండుడెవరు ?

(అ) రామిరెడ్డి (ఆ) వీరభద్రారెడ్డి (ఇ) జార్జిరెడ్డి (ఈ) దొడ్డారెడ్డి

8. రాక్షసుల గురువు :

(అ) వాచస్పతి (ఆ) శుక్రాచార్యుడు (ఇ) గౌతముడు (ఈ) బృహస్పతి

9. తిరుమలలోని ఏడుకొండలపైన ఉన్న ప్రధాన దైవం :

(అ) శ్రీనివాసుడు (ఆ) ఈశ్వరుడు (ఇ) వినాయకుడు (ఈ) కుమారస్వామి

10. సుబ్రహ్మణ్య భారతి జన్మించిన సంవత్సరము :

(అ) 1882 (ఆ) 1886 (ఇ) 1888 (ఈ) 1884

11. 'నరేంద్రుడు' ఏ సంధి ?

(అ) సవర్ణదీర్ఘ సంధి (ఆ) అకార సంధి (ఇ) ఉకార సంధి (ఈ) గుణ సంధి

12. 'నవరత్నాలు' ఏ సమాసం ?

(అ) బహువ్రీహి (ఆ) ద్విగు (ఇ) సప్తమీ (ఈ) ద్వంద్వ

13. 'న' గణము :

(అ) III (ఆ) UII (ఇ) UIU (ఈ) IUI

14. సరియైన జవాబును రాయండి.

(అ) రామయ్య – గుణ సంధి

(ఆ) భానూదయం – అకార సంధి

(ఇ) రాముడతడు – ఉకార సంధి

(ఈ) సూర్యోదయం – సవర్ణదీర్ఘ సంధి

TN Kalvi Online · tnkalvi.online/question-papers/class-11-telugu-public-march-2026 · Source: DGE TN
Share your study materials with us: tnkalvi.online/share

tnkalvi.online

భాగం - II / PART - II

విభాగం - 1 / SECTION - 1

కింది వానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. **3x2=6**
Answer **any three** of the following questions.

15. మంత్రి లేని రాజ్యము ఎట్లుండును ?

16. గురజాడ రచనలు పేర్కొనండి.

17. నరహంతకులుగా కవి ఎవరిని పేర్కొన్నాడు ?

18. ఏది శ్రేష్ఠమయిన ధర్మము ?

విభాగం - 2 / SECTION - 2

కింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x2=4**
Answer **any two** of the following questions.

19. అబ్దుల్ కలాంకు 'భారత రత్న' ఏ సంవత్సరంలో వచ్చింది ?

20. శాస్త్రవేత్తలు అంటే ఎవరు ?

21. రాయల కాలంలో విజయనగరానికి వచ్చిన విదేశీయ యాత్రికుడు ఎవడు ?

విభాగం - 3 / SECTION - 3

కింది వానిలో **ఏవేని ఏడింటికి** సరియైన జవాబులు రాయండి. **7x2=14**
Answer **any seven** of the following questions.

22. సంధి పేరు రాయండి.

(అ) మహర్షి (ఆ) చరితార్థము

23. సమాసము పేరు రాయండి.

(అ) తల్లిదండ్రులు (ఆ) పంచభూతాలు

24. వచనాలను రాయండి.

(అ) పుస్తకము (ఆ) నగరములు

[Turn over

TN Kalvi Online · tnkalvi.online/question-papers/class-11-telugu-public-march-2026 · Source: DGE TN
Share your study materials with us: tnkalvi.online/share

tnkalvi.online

25. వాచకాలను రాయండి.

(అ) రాముడు (ఆ) ద్రౌపది

26. క్రింది వానికి గణములను రాయండి.

(అ) UII (ఆ) III

27. తెలుగులోనికి అనువదించండి.

(అ) Knowledge (ఆ) Honour

28. విభక్తి ప్రత్యయాలను రాయండి.

(అ) ద్వితీయా విభక్తి (ఆ) చతుర్థీ విభక్తి

29. అక్షర దోషాలను సవరించి రాయండి.

(అ) కషకాలము మనిషిని మనిషిలా తీర్చిదిదుతుంది

(ఆ) పెదల్ని గౌరవించు పిలలకి బోధించు

30. క్రమపద్ధతిలో రాయండి.

(అ) కెరటం ఆగవు ఎవరికోసమూ మరియు కాలం

(ఆ) భుజబలం మిన్న బుద్ధిబలం కన్న

భాగం - III / PART - III

విభాగం - 1 / SECTION - 1

కింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x4=8**

Answer **any two** of the following questions.

31. నన్నయ్య లోకానికి ఎలా ప్రీతిపాత్రుడయ్యాడు ?

32. 'బమ్మెర పోతన' గురించి రాయండి.

33. 'శ్రీశ్రీ'ని గురించి రాయండి.

34. ధర్మవ్యాధుడు చెప్పిన శిష్టాచారాలను రాయండి.

TN Kalvi Online · tnkalvi.online/question-papers/class-11-telugu-public-march-2026 · Source: DGE TN
Share your study materials with us: tnkalvi.online/share

tnkalvi.online

విభాగం - 2 / SECTION - 2

కింది వానిలో **ఏవేని రెండింటికి** జవాబులు రాయండి. **2x4=8**

Answer **any two** of the following questions.

35. మన పురాణాల ప్రకారం ఆయుర్వేదానికి మూలపురుషుడు ఎవరు ? అతను చేసిన సేవలు ఏవి ?

36. తెలుగువాళ్ల ప్రసిద్ధ క్రీడావిశేషాల్ని కొన్నిటిని పేర్కొనండి.

37. టామ్‌ఫిరేస్‌ను గురించి రాయండి.

38. లేపాక్షి ఆలయాలను ఎవరు కట్టించారు ?

విభాగం - 3 / SECTION - 3

కింది వానిలో **ఏవేని మూడింటికి** జవాబులు రాయండి. **3x4=12**

Answer **any three** of the following questions.

39. 'ఉత్పలమాల' వృత్త లక్షణాలను ఉదాహరణతో రాయండి.

40. 'అతిశయోక్తి' అలంకారమును ఉదాహరణతో రాయండి.

41. ఆంధ్రీకరించండి.

(అ) No pains no gains

(ఆ) Honour the old, teach the young

(ఇ) Time and tide wait for no man

(ఈ) Barking dogs seldom bite

[Turn over

TN Kalvi Online · tnkalvi.online/question-papers/class-11-telugu-public-march-2026 · Source: DGE TN
Share your study materials with us: tnkalvi.online/share

tnkalvi.online

42. కింది వచనమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

'కూచిపూడి' గ్రామం కృష్ణా జిల్లాలోని దివి తాలుకాకు చెందిన ఒక గ్రామం. ఇది కృష్ణానది తీర ప్రాంతంలో విజయవాడకు 50 కి.మీ. దూరంలో వుంది. కూచిపూడి గ్రామానికి తూర్పు దిక్కు చివరి భాగంలో హిందూ మహాసముద్రం, దక్షిణ భాగంలో ప్రసిద్ధ బౌద్ధక్షేత్రం ఘంటశాల, ఆంధ్రరాజ్య రాజధాని శ్రీకాకుళం, చివరగా హంసలదీవి అనే సముద్ర తీర ప్రాంతం, పశ్చిమ దిక్కున కృష్ణానది, ఉత్తరాన భీమనది ప్రవహిస్తూ ఉంది. క్రీ.పూ. 2వ శతాబ్దంలో ఈ ప్రాంతానికి చెందిన బ్రాహ్మణులు ఈ శాస్త్రీయ నృత్యాన్ని అభ్యసించటంతో దీనికి ఈ పేరు రావడం జరిగింది. ఇది దక్షిణ భారతదేశం అంతటా పేరుగాంచింది. ప్రస్తుతం దక్షిణ దేశం అంటే తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్ణాటక ప్రాంతాలు. భరతనాట్యం (తమిళనాడు), కూచిపూడి నాట్యం (ఆంధ్రప్రదేశ్), కథాకళి, మోహిని ఆట్టం (కేరళ), కర్ణాటక సంగీతం (కర్ణాటక) ప్రసిద్ధి చెందిన దక్షిణాది కళలు.

ప్రశ్నలు :

(అ) కూచిపూడి గ్రామం ఏ జిల్లాలో ఉంది ?

(ఆ) ప్రస్తుతం దక్షిణదేశం అంటే ఏది ?

(ఇ) తమిళనాడుకు చెందిన నాట్యం ?

(ఈ) ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాట్యం ?

43. 'కాలుష్యము' గురించి మీ మాటలలో రాయండి.

భాగం - IV / PART - IV

కింది ప్రశ్నలకు **రెండు** పుటలకు **మించకుండా** జవాబులు రాయండి. **3x6=18**
Answer all the questions **not** exceeding **two** pages each.

44. (అ) 'ఆంధ్ర ప్రశస్తి' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

లేదా

(ఆ) 'ప్రహ్లాదుని విద్యాభ్యాసం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

45. (అ) 'సుబ్రహ్మణ్య భారతి' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

లేదా

(ఆ) 'చారిత్రక క్షేత్రాలు' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

TN Kalvi Online · tnkalvi.online/question-papers/class-11-telugu-public-march-2026 · Source: DGE TN
Share your study materials with us: tnkalvi.online/share

tnkalvi.online

46. (అ) 'పర్యావరణ విద్య – ప్రాధాన్యత' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

లేదా

(ఆ) 'నహుషుని పతనం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

భాగం - V / PART - V

47. క్రింది పద్యాన్ని పాదభంగం లేకుండా రాయండి. **4+2=6**
Quote from memory poem.

(అ) ఆకాశమ్మది చీకటిల్లు ..... బల్లదే వచ్చెడిన్.

(ఆ) ఎప్పటి కెయ్యది ప్రస్తుత
.....
నొప్పింపక, తా నొవ్వక
.....!

- o O o -

tnkalvi.online

.

tnkalvi.online